లైన్ కొత్తూరులో రాష్ట్రీయ పోషణ మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - యలమంచిలి : ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహెూ త్సవ కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలం లైన్ కొత్తూరు సచివాలయంలో పోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈసీఎల్ఈలో కథ, పాటలు, సృజనాత్మకత, సంసిద్ధత ద్వారా పిల్లలకు బోధన అలాగే మూడు సంవత్సరాల లోపు పిల్లల కోసం వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. అపరంజిని, మెడికల్ ఆఫీసర్ శ్రావణి, ఈవో శ్రీనివాస్, హెచ్.వి మెర్సివాణి, ఎంఎల్హెచ్పి ఝాన్సీరాణి, ఏఎన్ఎం కుమారి సర్పంచ్ కొల్లు రజిని, మాజీ సర్పంచ్ లోవరాజు, సెక్రటరీ గిరిప్రసాదరావు, ఏ.డబ్ల్యు.డబ్ల్యు.ఎస్. ఆర్. సన్యాసమ్మ, బి పద్మ, బి.రమణకుమారి, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బూడిద కాలుష్యాన్ని నియంత్రించాలని ఎన్టీపీసీకి లేఖ రాసిన ఎమ్మెల్యే పంచకర్ల



విశాలాంధ్ర - పరవాడ : బూడిద (ఫ్లై యాష్) కాలుష్యాన్ని నియంత్రించాలని సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు లేఖ ద్వారా అభ్యర్థించారు. బూడిద కాలుష్యం వలన ఏర్పడు తున్న సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సింహాద్రి ఎన్టీపీసీ యాజ మాన్యానికి అర్థమయ్యే విధంగా వివరించారు. సింహాద్రి ఎన్టీపీసీ నుండి బూడిదను తరలిస్తున్న వాహనాలు బూడిదను తరలించే క్రమంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన రోడ్లన్నీ బూడిదమయం అవటమే కాకుండా పర్యా వరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. బూడిద వాతావరణంలో కలిసిపోయి ప్రజలు పీల్చే గాలి కలుషితం అవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఫలితంగా ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులను భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బూడిద వాహనాలు అధిక లోడ్లతో ప్రయాణించడమే కాకుండా రక్షణ కవర్లను సరిగ్గా కప్పకపోవడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని లేఖలో పేర్కొన్నారు. బూడిద వాహనాలు అధిక లోడ్లతో ప్రయా ణించడం వలన రహదారులన్నీ గుంతల మయంగా మారాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. నిర్వాసిత గ్రామాల్లో ఫ్లై యాష్ కణాల వ్యాప్తి, నీటి ప్రసరణ, నీటి వనరులు, పర్యావరణ సమతుల్యతను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఫ్లై యాష్ రవాణా కోసం టెండర్లు పిలవబోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని బూడిద రవాణా చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా టెండర్లు దక్కించుకునే వాళ్లకు సూచించాలని కోరారు. బూడిద రవాణాతో ఏర్పడుతున్న వాతావరణ కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని లేఖ ద్వారా సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యాన్ని అభ్యర్థించారు.

ఆయుర్వేదం సర్వరోగ నివారణ

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ వైద్య విధానమైనటువంటి ఆయుర్వేదం, ప్రాచీన కాలం నుండి నేటి వరకు కొనసాగుతూ ఉండడంతో పాటు, దీర్ఘకాలిక మైనటు వంటి వ్యాధులను నయం చేయడం మరియు భారతీయ ఆహారపు అలవాటుతో మిలిత మైనటువంటి వైద్య విధానం కేవలం ఆయుర్వేదం. ఆరోగ్యకరమైనటువంటి జీవన విధానానికి ఆయుర్వేదం ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని మనం కూడా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. సత్యనారాయణ, కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు రజిని, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు : విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించేలా బోధన ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి.ఐ.ఇ.ఒ.) మద్దిలి వినోద్ బాబు అన్నారు. మంగళవారం అయన ఇక్కడి అయ్యన్న జూనియర్ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐఐటి, నీట్, ఎంసెట్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా ఉత్తమ బోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు.పరీక్షల నేపథ్యంలో ప్రాక్టికల్ లాబ్స్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీ లకు ఇచ్చిన కాంపిటిటివ్ మెటీరియల్ ను విద్యార్థులకు అందచేసి విధిగా వారాంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రైవేట్ కాలేజీలలో సైన్స్ విద్యార్థులకు ప్రయోగశాల అభ్యాసన కచ్చితంగా జరిపించాలని అయన సూచించారు. పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని డి.ఐ.ఇ.ఒ. వినోద్ బాబు అన్నారు. ఆయనతోపాటు అయ్యన్న జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నూర్జహాన్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగమణి ఉన్నారు.

హల్వా వ్యాపారం అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల హల్వా వ్యాపారానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో డిఆర్డిఏ, వెలుగు పిడి సచీదేవి ఆధ్వర్యంలో మాడుగులకు చెందిన హల్వా వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. హల్వా వ్యాపారం మరింత క్వాలిటీగా అందించాలని అందరూ కలిసికట్టుగా క్లస్టర్గా ఏర్పడితే ప్రభుత్వ సహాయం అందిస్తుందని ప్రభుత్వం తరఫున హల్వా తయారీ దారులకు ఎటువంటి మిషనరీ కావాలన్నా అందిస్తామని జనరల్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. ప్రతి షాపులోనూ అందరి దగ్గర ఒకే విధంగా హల్వా క్వాలిటీగా ఉండాలని అలా చేయడం ద్వారా హల్వా వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

అరణ్య గర్జన యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస

గొలుగొండ / విశాలాంధ్ర : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం ఆదివాసీల జీవన విధానం, సాంస్కృతిక గుర్తింపు, మరియు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని సిపి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస విమర్శించారు. కె.డిపేట, అల్లూరి పార్క్ వద్ద అల్లూరి సీతారామ రాజు, గంగాటన్నదొరసమాధిలకు నివాళిర్పించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందలు రద్దు కు అల్లూరి స్ఫూర్తితో పోరాటం చేస్తామని బృందం ప్రతిజ్ఞ చేసారు. అనంతరం జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూ అరణ్య గర్జన జీప్ యాత్ర సీలేరులో 22న ప్రారంభించమని, 27 న మజ్జివలసలో ముగ్గింపుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ప్రాజెక్టను తక్షణమే రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తోంది. ఈ ఒప్పందం ఆదివాసీల హక్కులను ఉల్లంఘిస్తూ, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, మరియు కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ ఉందిఅన్నారు.

సముద్ర తీర భూముల్లో మట్టి నమూనాలు సేకరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని వెంకటనగరం, పాల్మాన్ పేట గ్రామాల మధ్యలో గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూముల్లో కొందరు వ్యక్తులు మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. దీనిపై ఆయా భూముల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు వస్తాయని, ప్రభుత్వం భూములు తీసుకొని పరిశ్రమలు కట్టబెడుతుందని, తమకు భూములు లేకుండా పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అనుమతులు లేకుండా భూముల్లో ఏ పనులు చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు రాబోతున్నాయని, వాటి ఏర్పాటుకు మట్టి నమూనాలు సేకరిస్తున్నామని చెబుతున్నట్లు రైతులు వాపోయారు. ఈ విషయమై తహసిల్దార్ మహేశ్వరరావును ను ప్రశ్నించగా ముంబాయి నుంచి వచ్చిన కేంద్ర బృందం మట్టి నమూనాలు సేకరిస్తున్నారని, మట్టి నమూనాలు ఎందుకు సేకరిస్తున్నారో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

విశాఖ టు రాయపూర్ నేషనల్ హైవే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

విశాలాంధ్ర - సబ్బవరం : విశాఖపట్నం-రాయపూర్ నేషనల్ హైవే రోడ్డు పనులను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఐఏఎస్, ఆల్ ఇండియా నేషనల్ హైవే చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం నుండి రాయ్ పూర్ నేషనల్ హైవే 130 బీ 460 కిలోమీటర్ రోడ్డు పనులు మంగళవారం ఉదయం పరిశీలించారు. సదరు నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నట్లు ఆయన పరిశీలించి, నేషనల్ హైవే సిబ్బందితో కొంతసేపు చర్చించి,తగు సలహా సూచనలు ఇచ్చారు . సదరు కార్యక్రమం నందు అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి షేక్. ఆయుశ , ఎన్ హెచ్ -16 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞాన వేణి , సబ్బవరం తహసిల్దార్ బి.చిన్ని కృష్ణ, నేషనల్ హైవే బోర్డు మెంబర్లు, రీజనల్ ఆఫీసర్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మంత్రి నారాయణని కలిసిన ప్రగడ

విశాలాంధ్ర - యలమంచిలి : రాష్ట్ర మున్సిపల్, పురపాలిక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుతో కలిసి యలమంచిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ మర్యాదాపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యలమంచిలి అన్ని వార్డులుతో పాటు పెదపల్లి, మంత్రిపాలెం, పెద గొల్లలపాలెం, ముఖ్యం గా ఈ ప్రాంత ప్రజలకు త్రాగు నీరు, డ్రైనేజీ, రహదారుల నిర్మాణం పై చర్చించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించడం జరిగింది. త్వరలో యలమంచిలిలో పర్యటన చేసి, మరింత అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలియజేశారని అన్నారు.

టైక్వాండో పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర - యలమంచిలి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారని టైక్వాండో కోచ్ సత్యనారాయణ తెలిపారు. అండర్ 19 బాలుర విభాగంలో నాగిరెడ్డి మోహిత్, అండర్ 17 బాలికల విభాగంలో ఎం.హర్షిత, గాయత్రి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు పరవాడ, గోపాలపట్నం ప్రభుత్వ పాఠశాలలో వివిధ క్రీడలకు జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో వీరు పాల్గొని జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించడంతో ముగ్గురు క్రీడాకా రులకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది అన్నారు. వచ్చేనెల కడప జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ ముగ్గురు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. క్రీడాకారులను ఎలమంచిలి టైక్వాండో క్లబ్ సభ్యులు, పాఠశాలల అధ్యాపకులు అభినందించారు.

స్వామిత్వ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - యస్.రాయవరం : పలు గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఎంపీడీవో వి.మీనా కుమారి పరిశీలించారు. జేవిపాలెం గ్రామంలో జరుగుతున్న సర్వే ను పరిశీలించి ప్రభుత్వం నిబంధనలు ప్రకారంగా సర్వే చేయాలని సూచించారు. దార్లపూడి భీమవరం ధర్మవరం గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్య నారాయణ పరిశీలించి పంచాయతీ కార్యదర్శి సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో అడ్డురోడ్డు సమీపంలో ద్విచక్ర వాహనం ను వ్యాన్ ను ఢీకొట్టడం ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే స్థానిక ఎస్సై ఏ.విభూషణరావు అందించిన వివరాల ప్రకారం యస్.రాయవరం గ్రామానికి చెందిన సామిరెడ్డి నాగేశ్వరరావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనం ను వ్యాన్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు. అలాగే వ్యాన్ కూడా బోల్తా పడింది. ఇంత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు సంఘటన స్థలాన్ని నక్కపల్లి రూరల్ సీఐ రామకృష్ణ పరిశీలించారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర - సబ్బవరం : మండలం లోని గోటివాడ వంచా యితీలో ఖరీఫ్ సీజన్ వరి పంట రైతులకు స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ చేశారు. సర్పంచ్ సాలపు మీన వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బోండా శేషుకుమారి సత్యారావు ముఖ్య అతిథిలగా పాల్గొని వారి చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు సాలాపు సూరిబాబు, వార్డు మెంబర్లు లగిశెట్టి నరసింగరావు ఎర్ర లక్ష్మి , సిబ్బంది పాల్గొన్నారు.

మైదాన ప్రాంత గిరిజనుల కల నెరవేరేనా ..!



విశాలాంధ్ర - కే కోటపాడు : మాడుగుల నియోజకవర్గంలో ఉన్న మైదాన గిరిజన గ్రామాలు నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలుగా కొనసాగుతుండటంతో షెడ్యూల్డ్ ఏరియాలో ప్రభుత్వం అందిస్తున్న అనేక సదుపాయాలను పొందలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గత ఎన్నో దశాబ్దాల నుండి మైదాన ప్రాంత గిరిజనులు షెడ్యూల్డ్ గిరిజనులు గా ప్రకటించి ఐటీడీఏ లో చేర్చాలని పోరాటాలు చేస్తున్నా.. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గిరిజన జనాభా అధికంగా ఉండి అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా పరిగణించకోవచ్చన్న ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఈ మేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు పైవిదంగా మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే బండారు 1970 నుంచి ఈ సమస్య పరిష్కారం కోసం అనేకసార్లు శాసనసభలో తీర్మానాలు చేయించి కేంద్రానికి పంపినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మాడుగుల నియోజకవర్గంలో మాడుగుల దేవరాపల్లి చీడికాడ మండలాల్లో గిరిజన జనాభా 50% కంటే ఎక్కువగా ఉన్న నాన్ షెడ్యూల్డ్ పంచాయతీలు తొమ్మిది ఉన్నాయని ఆ తొమ్మిది పంచాయతీల్లో 60 శివారు గిరిజన గ్రామాలు ఉన్నాయన్నారు. ఆ గిరిజన గ్రామాలన్నింటికీ న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. త్వరలో ఈ గ్రామాలకు అడ్డంకులు తొలగి షెడ్యూల్డ్ గ్రామాలకు అందే ప్రయోజనాలతో పాటు ఐటీడీఏ ప్రయోజనాలు కూడా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పంట నమోదు వేగవంతంగా జరగాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి

విశాలాంధ్ర - యలమంచిలి : మండలంలో తేరువుపల్లి, పురుషోత్తపురం, రుక్మిపురం, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేప ట్టడం జరిగింది దీనిలో భాగంగా రైతు సోదరులు ముఖ్యంగా ప్రతి ల్యాండ్ పార్సెల్ నెంబర్ పంట నమోదు చేసుకునే లాగా ఉండాలని తద్వారా ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగిన పంట కొనుగోలు చేసిన ఇన్సూరెన్స్ కవర్ అవ్వాలన్న పంట నమోదు అనేది చాలా కీలకమని అక్టోబర్ మొదటివారంలోగా ఈ ప్రక్రియ వేగవంతం జరగాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి గారు తెలిపారు. మండలంలో యూరియా కొరత లేదని ఎలమంచిలి , షేఖలపాలెం ఏటికొప్పాక కృష్ణాపురం గ్రామాలలో ప్రతి రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని ఇప్పటికీ 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని మండల వ్యవసాయ అధికారి తెలియజేస్తూ లేటుగా ముదురు నారులు ఉడిచిన రైతులు యూరియా ఎరువును దఫ దఫాలుగా కొంచెం ఎక్కువ మోతాదు వేసుకోవాలని అలాగే దోమపోటు తగ్గడానికి పొటాష్ ఏరువు వినియోగించుకోవాలని ఎక్కువ మోతాదులో దోమపోటు ఉన్నట్లయితే అలాగే పాసి తెగులు ఉన్నట్లయితే హెక్సా కొనసాల్ మరియు ఎసిఫేట్ లేదా మోనోక్రోటోఫాస్ లాంటి పురుగు మందులు ఒక ఎకరానికి 200 లీటర్ల ముందు ద్రావణాన్ని పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణరావు, గ్రామ రెవెన్యూ అధికారి పార్వతమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - సబ్బవరం : పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్, సిడిపిఓ వి.లలిత కుమారి అన్నారు. మండలంలోని గోటివాడ పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ లలిత కుమారి మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. రోజూ ఆహారంలో చిరుధాన్యాలను తప్పక తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని ఆమె వివరించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు ప్రీ స్కూల్ ఎగ్జిబిషన్లో భాగంగా రాగి పిండి లడ్డూ, గారెలు, రాగి పిండి అట్టు,తోప, అటుకులతో పులహార్ తయారు చేసే విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాలాపు మీన వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బొండా శేషుకుమారి సత్య రావు, నీటి సంఘం అధ్యక్షులు సాలాపు సూరిబాబు, బొగ్గు ఈశ్వరరావు, బొండా శివరామ్, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ దుకాణాలకు వేలం పాట



విశాలాంధ్ర - పాయకరావుపేట : పాయక రావుపేట పంచాయతీ ఆధీనంలో ఉన్న దుకాణాలకు ఎట్టకేలకు మంగళవారం వేలం పాటలు నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా దుకాణాలకు వేలంపాట నిర్వ హించ కుండా అద్దెలు 10 శాతం పొడిగిస్తూ వచ్చారు. ఉన్న తాధి కారుల ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో, పంచా యితీ ఇంచార్జ్ కార్యదర్శి డేవిడ్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. అయితే పాటదారులు రింగ్ కావడంతో ఊహించిన విధంగా వేలం పాటలు పెరగలేదు. ప్రస్తుతం ఒకవైపు ఉన్న ఆరు దుకాణాలకు సంబంధించి ఒక్కొక్క దుకాణానికి రూ. 12,334 అద్దె చెల్లిస్తున్నారు. ప్రతి ఏటా వేలంపాట నిర్మించకుండా పది శాతం అద్దె పెంచుతూ వచ్చారు. అయితే దుకాణాలకు సం బంధించిన నిర్వహించిన వేలంపాటలో పాటదారులు రింగ్ కావడంవల్ల ఒక దుకాణానికి వేలంపాట జరగకపోగా, నాలుగు దుకాణాలకు కనీసం 10 శాతం కూడా అద్దె పెరగలేదు. 1వ నెంబర్ దుకాణం కు రూ. 13 వేలు, 2వ నంబర్ దుకాణం వాయిదా, 3 వ నెంబర్ దుకాణం రూ. 12,500, 4 వ నెంబర్ దుకాణం రూ. 13,200, 5వ దుకాణం రూ. 13 వేల, 6 వ నెంబర్ దుకా ణం రూ. 20,500 వేలం పాటలు ఖరారు చేశారు. అలాగే ప్రస్తుతం రూ. 30,648 చెల్లించే హెూ టల్ దుకాణానికి రూ. 40,100 పాటను ఖరారు చేశారు. ఇంకా 8 దుకాణాలకు సంబంధించి వేలం పాటలు అధికారులు నిర్వహిస్తున్నారు. వేలంపాటలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించిన వేలం పాటలు రింగ్ మాత్రం ఆగలేదు.

మోడీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర - నక్కపల్లి : ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని దానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రాంతంలో పరిశ్రమలు రావడం వల్ల ఉద్యోగ అవకాశాలు కలిగి ఉంటాయని పాయకరావుపేట నియోజక వర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటేష్ మాట్లాడుతూ అర్సెలెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఈ ప్రాంతంలో ఇటువంటి స్టీల్ ప్లాంట్ రావడం వల్ల అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని కూటమి నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తోట నగేష్ గింజల లక్ష్మణరావు చింతలపు పద్దు వైబోయిన రమణ వెలగా శ్రీను దేవర సత్యనారాయణ కురందాసు నూకరాజు కోసూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని అర్జునగిరి గ్రామంలో మంగళవారం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు వి చిట్టినాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వ ర్యంలో నేషనల్ అనిమల్ డీసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం 2019 సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం ఈ వాక్సిన్ ను ఉచితంగా అందిస్తుందన్నారు 2030 సంవత్సరం నాటికి గాలి కుంటు వ్యాధి లేని దేశంగా చూడటం ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని టీకాలు వేయించుకుంటే పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా నీవరించ వచ్చాన్నారు ఈవ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి పని చేసే సమర్థ్యం తగ్గిపోతాయన్నారు వ్యాధి సోకిన తల్లి పాలు త్రాగే దూడలుకు మరణం సంభవించవచ్చుని తెలిపారు తక్షణ వైద్యం అందించక పోతే పశువు చనిపోయే ప్రమాదం ఉందని అన్నరు ఇప్పటివరకు మండలంలో 4265 పశువులకు మాడుగుల మండలం లో 3615 పశువులకు ఈ టీకాలు వేసినట్లు అయన తెలిపారు అనంతరం పెదగోగాడ పశువైద్య శాలను సందర్శించారు. ఈ కార్యక్రమం సిబ్బంది గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సహకార శాఖలో కోట్లు కాజేసినా చర్యలు లేవు... రికవరీలు ఉండవు

ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర కార్యదర్శి ఉల్లి తలుపులు డిమాండ్

గొలుగొండ/విశాలాంధ్ర : అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం చెట్టిపల్లి పిఎస్సిఎస్లో అప్పటి సొసైటీ సీఈవో కోటి 9 లక్ష రూపాయలు స్వాహా చేసినట్లుగా విచారణలో నిర్ధారించి అతని నుండి రికవరీ చేయాలని ఉన్నదా అధికారులు ఆదేశాలు ఉన్న డిసిఓ డిఆర్ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదేశాలను తూట్లు పొడుస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి సొసైటీ రైతులకు న్యాయం చేసి సీఈఓ నుండి మొత్తం సొమ్ము రికవరీ చేయాలని ప్రజాసంకల్ప వేదిక యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లి తలుపులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎలమంచిలి డివిజన్లో గల చెట్టుపల్లి పిఏసిఎస్ లో సీఈవోగా పనిచేసిన పి చలపతిరావు రైతుల పేరుతో బినామీ రుణాలు ద్వారా ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపి అక్రమాలు నిర్ధారించి సీఈఓ ను సస్పెండ్ చేశారు. స్వాహా చేసిన సొమ్మును తక్షణమే చెల్లించాలని సీఈఓ కి నోటీసులు జారీ చేశారు.